# సబ్బుబిళ్ళ

–ఎస్.ఎస్.వి.ఎ.కె. కుమార్

''ఏమే అమ్మాయ్! అబ్బాయి ఆఫీసుకు వెళ్లిపోయాడా?'' అంటూ లోపలికి ప్రవేశించింది సుందరమ్మ.

''ఆ.. ఇదిగో ఇప్పుడే బయలుదేరుతున్నారు. మీరు కూర్చోండి సాగనంపి వస్తాను'' అంటూ సావిత్రి గుమ్మంవైపు నడిచింది.

సుందరమ్మది ఏడు పదుల వయస్సు. సావిత్రి వాళ్ళ పక్క వాటాలో వాళ్ళబ్బాయి దగ్గర వుంటుంది. రోజూ వాళ్లబ్బాయి ఆఫీసుకు వెళ్లిపోయాక కాసేపు కబుర్లు చెప్పుకుందుకు పక్కంటికి వస్తూ వుంటుంది. ఇంట్లో కోడలువున్న కారణంగా ఆవిడకు పెద్ద పనేమీ ఉండదు. అందుకని కాలక్షేపం కోసం అప్పుడప్పుడు అలా పక్కవాటాకి వస్తూ వుంటుంది.''

''కాఫీ తీసుకోండి'' సావిత్రి కాఫీ ఇస్తూ పక్కనే కూర్చుంది.

''ఏం కాఫీలేమ్మా. మా రోజుల్లో కాఫీ రుచే వేరు. ఇప్పుడు నాలుగైదుసార్లు తాగినా తనివి తీరడంలేదు. ఒకవేళ జిహ్వ చావక తాగినా అరిగి చావట్లేదు'' అంటూ కాఫీ గుటకలు వేస్తోంది సుందరమ్మ.

''ఏం పిన్నిగారూ! నిన్న మామిడికాయలు తెచ్చినట్టున్నారు. ఊరగాయలు అయిపోయాయా?'' ప్రశ్నించింది సావిత్రి.

**నిరుడు వచ్చిన పిల్లంటే ఒక్కసారిగా గతం గుర్తుకొచ్చింది సూరిబాబుకి. అప్పుడే తీసిన కొత్త సబ్బుబిళ్ళలా భలే నున్నగా వుంది పిల్ల. సరిగ్గా పక్క పక్క ఇళ్ళు. 'ప్రేమించుకుందాం రా' సినిమాలో వెంకటేశ్‌లా ఆ అమ్మాయి కళ్లల్లో పడదానికి చాలా ట్రిక్కులు ప్రయోగించాడు సూరిబాబు. అందులోనే భాగంగా రెండు కుటుంబాల చేత ఓరోజు గుడికంటూ బయలుదేరతీసాడు. మొత్తానికి కొంచెం ఇమేజ్ సంపాదించేలోపే ఆ పిల్ల కాస్త వెళ్లిపోయింది.**

''నిరుటి ఊరగాయలే ఇంకా మిగిలిపోయాయమ్మా. అందుకని ఏదో కొంచెం పెట్టాం. మరి మీరు?'' ఎదుర్రు ప్రశ్నించింది సుందరమ్మ.

''ఏదీ ఇంకా కారాలు కూడా కొట్టించందే! ఈ ఏడు మాకెందుకో బాగా ఆలస్యమైంది. ప్రతి ఏడూ ఈపాటికి ఈ తతంగమంతా పూర్తయిపోయేది.

అవునూ మీ అమ్మయికి ఊరగాయలు పంపించాలన్నారు. మరి అదేం చేసారు?'' అడిగింది సావిత్రి.

''మరేనమ్మా. నా మనవరాలికి కొత్త ఆవకాయంటే ప్రాణం. వాళ్లకోసం విడిగా ఓ జాడీ తయారు చేశాం. ప్రతి ఏడూ మా అబ్బాయి ఇచ్చి వచ్చేవాడు. ఈ ఏడాది వాడికి ఆఫీసులో ఇన్స్పెక్షన్‌ట. కుదిరేలా లేదు. నేనా ముసలిదాన్ని. వెళ్ళలేను. ఏం చేయాలో పాలుపోవడంలేదు'' బాధను వెళ్ళగక్కింది. మళ్ళీ తనే అందుకుంటూ ''అమ్మాయ్! మీవాడేడి? కనిపించట్లేదు. కాలేజీకి వెళ్లిపోయాడా?'' అంటూ అటూ ఇటూ చూసింది.

ప్రక్క గదిలో కూర్చుని వీక్లీ తిరగేస్తున్న సూరిబాబుకి గుండె వేగంగా కొట్టుకోవడం మొదలెట్టింది.

కొంపదీసి ఈ ముసల్ది తననిగానీ పంపించమని అడగడానికి రాలేదుకదా అనుకుంటూ వాళ్ళమ్మ సమాధానం కోసం చూస్తున్నాడు.

''వాడికి పరీక్షలైపోయాయి పిన్ని... చదువులకి ఏదో సెట్‌ట అదేదో రాసాడు... యాలన్నీ తేలేలోపల ఓ రెండునెలల... పడుతుందిట.

ఈలోగా వాళ్ళ స్నేహితులతో కలిసి ఏదో ... వెళతానంటున్నాడు కాలక్షేపంకోసం. ప... వున్నట్టున్నాడు'' అని నిముషం ఆగి ''మీ ... రాలంటే నిరుడు ఇక్కడకు వచ్చిందే ... పిల్లేనా?'' అడిగింది సావిత్రి.

''అదేనమ్మా! నీకింకా గుర్తుందా?''

సుందరమ్మ మాట వినగానే సూరిబాబు ఆ... దంతో లేవబోయి తూలి దభేల్‌మని పడ్డాడు. నిరుడు వచ్చిన పిల్లంటే ఒక్కసారిగా గతం గు... కొచ్చింది సూరిబాబుకి.

అప్పుడే తీసిన కొత్త సబ్బుబిళ్ళలా భలే నున్నగా వుంది పిల్ల. సరిగ్గా పక్క పక్క ఇళ్ళు. 'ప్రేమించుకుందాం రా' సినిమాలో వెంకటేశ్‌లా ఆ అమ్మాయి కళ్లల్లో పడడానికి చాలా ట్రిక్కులు ప్రయోగించాడు సూరిబాబు.

అందులోనే భాగంగా రెండు కుటుంబాల చేత ఓరోజు గుడికంటూ బయలుదేరతీసాడు. మొత్తానికి కొంచెం ఇమేజ్ సంపాదించేలోపే ఆ పిల్ల కాస్త వెళ్లిపోయింది.

ఆమె వెళ్ళేముందు తన దగ్గర ఆటోగ్రాఫ్ కూడా సంపాదించాడు సూరిబాబు.

ఇప్పుడు మళ్ళీ అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని దొరకబుచ్చుకుని మరికొంత హీరోయిజం ప్రదర్శిస్తే తప్పక విజయం సాధించవచ్చునను కుంటూ గబుక్కున లేచాడు.

''మామగారూ! ఏంటో ఏదో ఊరగాయం అంటున్నారు, ఊరంటున్నారు'' అంటూ ఏమీ ఎరగనట్టు అడిగాడు సూరిబాబు.

''ఏమీలేదు నాయనా! మా అమ్మాయిగారింటికి ఊరగాయ జాడీ ఒకటి, చిన్నదేలే తీసుకువెళ్లాలి.

మా అబ్బాయికి కుదిరేలా లేదు. నీకేమైనా కుదురుతుందేమో అడుగుదామనుకున్నాను. కానీ నువ్వేదో ఊరు వెళుతున్నావుట కదా'' జవాబిచ్చింది సుందరమ్మ.

''భలేవారే! పనికన్నా సరదా ముఖ్యమా ఏమిటి? మా స్నేహితులు సరదాగా వెళదామంటే ఖాళీయేకదా అని సరేనన్నానుగానీ పని మానుకుంటామా?

అయినా మీ పని ఒకటి మా పని ఒకటీనా? తప్పకుండా నేనూ వస్తాను మామగారూ'' అంటూ –

''అమ్మా వెళ్లిరానా?'' అడిగాడు తల్లిని.

ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది సావిత్రి. ఇంట్లో ఏదైనా పని చెప్తే గొణుక్కుంటూ సణుక్కుంటూ పని చేయడానికి వంకలు పోయే సూరిబాబు

మాటలేనా?

మీ పని మా పని కాదా అనేంతగా హృదయం ఎంత విశాలమైపోయింది అనుకుంటూ అలానే ఉండిపోయింది సావిత్రి.

''అమ్మా! నిన్నే వెళ్ళిరానా!'' రెట్టిస్తున్న కొడుకు మాటకు జవాబుగా ''ఆ..ఆ మీ నాన్నగారికి చెప్పి వెళ్ళవులే'' అంది సావిత్రి.

''నేను వెళ్ళి వస్తానమ్మా. ఏ విషయం నాకు చెప్తే మా అబ్బాయికి చెప్పి ప్రయాణానికి ఏర్పాట్లు చేయిస్తాను'' అంటూ సెలవు తీసుకుంది సుందరమ్మ.

ఆ తరువాత వాళ్ళు ఊరు వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి.

• • •



''ఆ..ఆ... జాగ్రత్త. నెమ్మదిగా ఎత్తు నాయనా! నెమ్మది నెమ్మది.. ఊట కారిపోతోంది'' అంటూ గట్టిగా అరుస్తూ ఆ జాడీని సూరిబాబు ఎత్తి ఆటోలో పెట్టేవరకూ జాగ్రత్తలు చెబుతూనే వుంది సుందరమ్మ. చిన్న జాడీ అని చెప్పింది గానీ వెంకటేశ్వరస్వామి వజ్ర కిరీటం అంత ఎత్తున్న జాడీని మోసి ఆటోలో పెట్టేసరికి సూరిబాబుకి చుక్కలు కనిపించాయి. అసలు దాన్ని ఆటోవాడి చేతే ఆటోలో పెట్టించాలనుకున్నాడు. కానీ ''అతను ఎక్కడెక్కడ తిరిగాడో ఏమో, ఏం చేతులో ఏమో... కాస్త నువ్వే ఆటోలో పెట్టు నాయనా'' అని సుందరమ్మ అనడంతో తప్పలేదు సూరిబాబుకి.

ఇంటి నుండి బయలుదేరి స్టేషన్‌కు చేరుకునేలోగా ఆటోవాడికి కూడా అనేక జాగ్రత్తలు చెప్పింది సుందరమ్మ.

ఎలాగైతేనేం స్టేషన్‌కు చేరుకున్నారు. ఆటో దిగగానే ఇన్‌షర్ట్ సరి చేసుకుంటూ ''కూలీ...కూలీ'' అంటూ గట్టిగా అరిచాడు సూరిబాబు.

''కూలీ ఎందుకు నాయనా! డబ్బు దండగ, నీవున్నావుగా, నేనూ సాయం పడతానులే'' అంటూ తన సూట్‌కేస్ పట్టుకుని నిలబడింది సుందరమ్మ.

ప్రేమ కోసం పాట్లు తప్పవనుకుంటూ తన బేగ్ వెనుక వీపుకు తగిలించుకుని జాడీ ఎత్తుకుని నడవసాగాడు. ముందు గుండెలదాకా ఎత్తుకున్న జాడీ బరువు, వెనుక వీపు మీద బేగ్ బరువుతో ఒగరుస్తూ నడుస్తున్నాడు సూరిబాబు. పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న వాడి వెనకాల వచ్చే మనిషిలా హుందాగా నడుస్తోంది సుందరమ్మ. చూసేవాళ్ళు ఒకళ్ళిద్దరు బెల్ట్ బాంబులాగ జాడీ బాంబు పుచ్చుకుని వస్తోన్న ఆత్మాహుతి దళం అనుకుని దూరంగా జరిగారు.



## ప్రతాపం

''అమ్మా! ఆరంభశూరత్వం అంటే ఏమిటి?'' అడిగాడు కార్తీక్ తనతో హోంవర్క్ చేయిస్తున్న తల్లిని.

''మీ నాన్న నెల మొదట్లో జీతం వచ్చిన రోజున చూపించే ప్రతాపం నెలాఖరున చూపించలేరు, అదే!'' చెప్పింది.

## లోపం

''పెళ్ళయిపోయింది కాబట్టి మనమిప్పుడు నిజాయితీగా మాట్లాడుకుందాం. నీలో వున్న లోపాలే మిటో చెప్పనా?'' అన్నాడు భర్త.

''వద్దు డార్లింగ్. ఆ లోపాలవల్లే నేను మీలాంటి భర్తాలని సరిపెట్టుకోవాల్సి వచ్చింది'' అంది నవవధువు లౌక్యంగా.

## మాట

''ఎప్పుడడిగినా వచ్చే నెలలో అప్పు తీరుస్తానంటున్నావుగానీ తీర్చడం కనిపించడంలేదు'' విసుక్కున్నాడు అప్పిచ్చిన సుబ్బారావు.

''ఇప్పుడు మాత్రం తీర్చనంటున్నానా? వచ్చే నెల్లో తీరుస్తాననే కదా అంటున్నాను. నాది ఎప్పుడూ ఒకటే మాట!'' అన్నాడు అప్పు తీసుకున్న మూర్తి.

**-డి.చంద్రావంశీ** (కర్నూలు)

## ఇంగితం

''దేవుడే దిగి వచ్చి నీకే వరం కావాలో కోరుకో అంటే ఏమని అడుగుతారండీ'' అంది పెళ్లాం.

''ఎవరికీ కనబడనివాడివి నాకెందుకు కనిపించావని నిలదీసి అడుగుతాను'' అన్నాడు భర్త.

''పెళ్లానికి కనీసం ఓ వడ్డాణమన్నా అడగాలన్న ఇంగితంలేనీ మీతో ఇక కాపురం చేయను'' అంటూ అలిగి పుట్టింటికెళ్లింది భార్య.

**- కలవకుంట్ల గురునాథపిళ్ళై** (మదనపల్లె)

ట్రైన్ రావడంతో గబగబా ఎక్కేసింది సుందరమ్మ. అందరూ ఎక్కాకగానీ సూరిబాబుని ఎక్కనివ్వలేదు సుందరమ్మ. ట్రైన్‌లోకి సూరిబాబు ప్రవేశించగానే ఆవకాయ జాడీని సూరిబాబు సీటుకు మధ్యలో పెట్టించింది.

''అదేంటి మామగారూ! మధ్యలో జాడీ పెడితే నేనెక్కడ నిద్రపోయేది?'' ప్రశ్నించాడు.

''ఏంటి నువ్వు నిద్రపోతావా?'' ఆశ్చర్యం ప్రకటించింది.

''ఏం మామగారూ! ఈ రోజు నిద్రపోకూడదా?''

''చాల్లే నాయనా! మనం తెల్లారిగానీ మన ఊరు చేరం. అంతవరకూ దీన్ని ఎక్కడైనా పెట్టేసి మన మానాన మనం నిద్రపోతే ఏ రాత్రయినా దొర్లిపోయి పగిలిపోయిందనుకో, చీకట్లో దీన్ని చూసి రక్తం అనుకుని జనాలు హడిలి చావరూ. అలాగే మన ఊరగాయ మొత్తం నేలపాలవుతుంది. కనుక దీనికి నువ్వు రాత్రంతా కాపలా ఉండాలి. నిద్ర రాకుండా ఇదిగో రామకోటి పుస్తకం తెచ్చాను. కాలక్షేపానికి కాలక్షేపం, మోక్షానికి మోక్షం.

అప్పుడప్పుడు కునుకు తీస్తూ వుంటానుగానీ పెద్దదాన్ని కదా సరిగా నిద్రపట్టదు నాకు. నేను మధ్యమధ్యలో లేస్తూనే వుంటాను'' అంటూ రామకోటి పుస్తకం సూరిబాబు చేతిలో పెట్టింది.

సూరిబాబుకి ఇంటి దగ్గర బయలుదేరినప్పటి నుండి మండిపోతోంది. జాడీ ఊరేగింపు చేయించిందేగాక జాడీ జాగారం కూడా చేయమంటుందా ముసలిది అనుకుంటూ పళ్ళు పటపట కొరికాడు.

అలా ప్రయాణం పూర్తిచేసి చివరికి సుందరమ్మగారి కూతురింటికి వచ్చి పడ్డాడు. ఇంట్లో అడుగు పెట్టినప్పటి నుండి సబ్బుబిబ్బ కోసం దొంగచూపులు చూస్తూనే వున్నాడు సూరిబాబు.

మొదటి నుండి అదోలా చూస్తున్న అతనిని చూసి ''అదేంటమ్మా ఆ కుర్రాడు అలా చూస్తున్నాడు. అదేమన్నా కళ్ళ జబ్బా?'' ప్రశ్నించింది సుందరమ్మ కూతురు మీనాక్షి.

''అదేం లేదు. నిన్న రాత్రంతా నిద్ర లేదు పాపం. కళ్ళు గానీ మండుతున్నాయేమో'' అంది సుందరమ్మ.

స్నానాలు చేసి టిఫిన్ చేయగానే నిద్ర ముంచుకు వచ్చింది సూరిబాబుకి. నిద్ర లేచి భోజనం చేసి ఏం చేయాలో తెలీక కుర్చీలో కూలబడ్డాడు. అది గ్రహించిన మీనాక్షి వాళ్ళ పదేళ్ళ అబ్బాయిని పిలిచి ''ఒరే పండూ! అంకుల్‌కి ఏమీ తోస్తున్నట్లు లేదు. మన ఆల్బమ్‌లు పట్టుకెళ్లి చూపించు'' అంది.

''అంకుల్! ఏమి చేస్తున్నారు?'' సూరిబాబు పక్కన చేరాడు పండు.

''నీ పేరేంటి?'' అడిగాడు సూరిబాబు.

''పండు. మరి మీ పేరు?''

''సూరిబాబు. అది సరేగానీ మీ ఇంట్లో సబ్బుబిళ్ళ లేదా?'' అని నాలిక్కరుచుకున్నాడు.

''ఎందుకు లేదూ? బాత్రూంలో వుంది. తెచ్చి అంకుల్ కావాలా?'' లేవబోయాడు తేవడానికి.

''అబ్బే సరదాగా అడిగాను. మీ ఇంట్లో ఎవరెవరు వుంటారు?'' అడిగాడు టాపిక్ మారుస్తూ.

''నేను, అమ్మ, నాన్న, మా అక్క. ఇదిగో మా ఇంట్లో అందరి గురించి మీకు చూపించడానికే ఆల్బమ్ తెచ్చాను. నేను చూపిస్తాను చూడండి.'' చూపించడం మొదలుపెట్టాడు పండు.

''ఇదిగో మా అమ్మ చిన్నప్పటి ఫోటో. ఇది మా నాన్నది'' చెప్పుకుపోతున్నాడు. అన్నీ నలుపు తెలుపు ఫోటోలే. పాతకాలంవి. చూపిస్తున్నవాడల్లా సడెన్‌గా మూసేసి ''ఇప్పుడు కాసేపు బ్రేక్'' అన్నాడు పండు. వీడు కూడా టీవీ బారిన పడ్డాడని అప్పుడర్థమయింది సూరిబాబుకి.

''ఇందాక చెప్పాను కదా, ఈ ఫోటో ఎవరిది?'' అడిగాడు మళ్ళీ దాన్ని తెరిచి. అలా అంతకు ముందు చూపించిన ఫోటోల మీద క్విజ్ నిర్వహించి కొత్త ఫోటోలలోకి వచ్చాడు.

''ఇది మా మామయ్యగారి అల్లుడు వెంకట్రావ్. అది వాళ్ళ కూతురు పందిరి. భలే అల్లరి చేస్తుంది. ఇదేమో మా అమ్మమ్మ చెల్లెలు సక్కుబాయమ్మ'' అంటూ ఓ పది ఫోటోలు చూపించి మళ్ళీ మూసేసాడు.

''ఇందులో మీ ఇంట్లో వాళ్ళ ఫోటోలేవీ లేవా?'' అడిగాడు సూరిబాబు.

''కంగారుపడకు అంకుల్. అన్నీ చూపిస్తాను'' అంటూ మళ్ళీ ఆల్బమ్ తెరిచి ''ఇది ఎవరు?'' క్విజ్ మొదలుపెట్టాడు.

అసలే నిద్రలేదు. పైగా వీడి నస చిర్రెత్తుకు పోతోంది సూరిబాబుకి.


''చెప్పండంకుల్. ఎవరీయన?'' రెట్టించాడు పండు.

''మీ బాబు'' అన్నాడు కోపంగా.

''ఆ.. ఏమిటీ?'' అదోలా చూసాడు పండు.

''అదే మీ బాబాయి'' సర్దుకున్నాడు.

''అబ్బా బాబాయికాదు, మామయ్యగారి అల్లుడు. మీకు అర్థం కాలేదల్లే వుంది. మళ్ళీ చూపిస్తాను'' అంటూ మొదటికొచ్చాడు పండు. 'ఓర్నాయనో పిల్ల రాక్షసుడు' అనుకున్నాడు



అలా ఎక్కడెక్కడి వరసలో చెప్తూ మధ్యమధ్యలో పరీక్షిస్తూ ముందుకు పోతున్నాడు పండు. ఈ ప్రోగ్రాం మొదలై గంట అయింది కానీ అసలు ఫోటో ఒక్కటీ కనిపించలేదు సూరిబాబుకి. అటూ ఇటూ చూసి పండుని ఓ గిల్లు గిల్లాడు.

కెవ్వుమని కేక పెట్టి ''అదేంటంకుల్ అలా గిల్లావ్? అమ్మా అంకుల్ గిల్లుతున్నాడే'' గట్టిగా అరిచాడు పండు.

వాడిని ఊరుకోబెట్టేసరికి తాతలు దిగారు సూరిబాబుకి.

ఆల్బమ్ అంతా చూసి పండు పెట్టిన పరీక్షల్లో నెగ్గి చివరికి వాళ్ళ చుట్టాలు ఎక్కడ కనబడినా వాళ్ళ వరసలతోసహా గుర్తుపట్టే స్థాయికి వచ్చేసాడు సూరిబాబు.

''ఇంకోటి తెస్తాను'' అంటూ వెళ్ళి ఓ పది నిముషాల్లో తిరిగి వచ్చి ఆల్బమ్ తెరిచి ''ఇది మా అక్క'' అనగానే ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. కానీ ఫోటో చూసేసరికి మొహం మాడిపోయింది. ఆ ఫోటో వాళ్ళ అక్కదేగానీ పక్కన ఎవరో ఒకతను.

''ఇతనెవరు పండూ?'' కంగారుగా అడిగాడు.

''ఇదా మా బావ'' అనగానే కళ్ళు గుండ్రంగా తిరిగాయి సూరిబాబుకి. చిన్నపిల్లాడుకదా. వరసలు సరిగ్గా తెలియవు అనుకోవడానికి వీల్లేదు. ఎక్కడెక్కడ వరసలో అవలీలగా చెప్పిన వెధవకి అక్క మొగుడు బావనే విషయం తెలియదా!

''మీ అక్కకు పెళ్లయిందా?'' ప్రశ్నించాడు.

''ఏం?'' అడిగాడు పండు.

ఎందుకంటే ఏమి చెప్తాడు. తింగరి వెధవ, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఎందుకు అంటూ ఎదురు ప్రశ్న ఒకటి రాక్షసి వెధవ అనుకున్నాడు సూరిబాబు.

ఈలోపల టీ తీసుకువచ్చింది సుందరమ్మ.

''మామ్మగారూ ! మీ మనవరాలికి పెళ్లయిందా?'' ఆవేదనగా అడిగాడు.

''అవును నాయనా! నెలక్రితమే జరిగిందికదా! నీకు తెలీదా?

ప్రస్తుతం హనీమూన్‌లో వుంది. దాని కోసమే ఈ అవకాయ. తోడబుట్టిన వాడు సారె తెచ్చినట్టు తెచ్చి సాయం చేశావు నాయనా.''

మామగారి మాటలు వింటూ కళ్ళు తేలేసాడు.

అదే సమయంలో అక్కడకు వచ్చిన మీనాక్షి సూరిబాబుని చూసి 'ఈ అబ్బాయికి కళ్ళు జబ్బే అనుకున్నాను. ఫిట్స్ కూడానా?' అనుకుంటూ తాళాలగుత్తి కోసం లోపలకు పరుగెత్తింది.

ఆవిడ తిరిగొచ్చేలోగా తేరుకున్న సూరిబాబు, పార్వతికి పెళ్ళన్న సంగతి తెలిసిన దేవదాసులా మొహం పెట్టాడు. ఆ రాత్రంతా ముళ్ళమీద గడిపినట్లు గడిపాడు. నాలుగురోజులు నాటకాలు వేద్దామని వచ్చిన సూరిబాబు ఇంక అక్కడ ఉండలేక తెల్లారి తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాడు.

స్నానం చేసి వస్తున్న సూరిబాబును ''అంకుల్ మా ఇంట్లో సబ్బుబిళ్ళ గురించి నిన్న అడిగారు కదా. బావుందా?'' అంటూ ప్రశ్నిస్తున్న పండుని కాలర్‌తో లేపి దూరంగా విసిరేద్దామన్నంత కోపం వచ్చింది.

తన బేగ్ తీసుకుని బయలుదేరే ముందు మామ్మగారికి, మీనాక్షికి చెబుదామని వెళ్తున్న సూరిబాబుకి పక్క గదిలోంచి వినిపిస్తున్న మాటలకి ఆగిపోయాడు.

''అన్నయ్య, నువ్వు వస్తారని ఉత్తరం వ్రాసాడు కదా. అన్నయ్య కాకుండా ఈ కుర్రాడొచ్చాడెందు కమ్మా?'' ప్రశ్నిస్తోంది మీనాక్షి.

''ఆ.. ఈ ఎండలో సెలవు పాడుచేసుకుని వాడెందుకు? ఎలాగూ ఇంట్లో ఖాళీగానే వున్నాడు కదాని ఇతన్ని తీసుకువచ్చాను'' సుందరమ్మ చెప్తోంది.

''మరి రమ్మనగానే వచ్చాడా?'' చాలా ఆసక్తిగా అడిగింది.

''నా మొహం? నేనెక్కడ అడిగాను. తనే వస్తానని వెంట పడితేనూ!''

''పాపం పరోపకారిలా వున్నాడే'' సూరిబాబుకి సర్టిఫికెట్ పడేసింది మీనాక్షి.

''పరోపకారమా? పచ్చడిబద్దా? కిందటేడు మనమ్మాయి మా ఊరు వచ్చినప్పుడు ఇతను కూడా కూడా తిరిగాడు.

అందుకుని దీని పేరు చెబితే వస్తాడని ఓ ప్లాన్ వేసాను. అవకాశం ఎవరూ వదులుకోరుకదా! చివరికి అదే జరిగింది'' అంటూ పెద్దగా నవ్వేసాగింది సుందరమ్మ.

''మరి దీనికి పెళ్ళయిందన్న సంగతి ఇతనికి తెలీదా?'' నవ్వుతో శృతి కలుపుతూ అడిగింది మీనాక్షి.


''తెలీదనుకుంటా! లేకపోతే రాడు కదా! అందుకే ఇంక ఆ విషయం అతని దగ్గర ఎత్తలేదు.''

ఇద్దరూ ముసిముసిగా నవ్వుకుంటూ చెప్పుకుంటున్నారు.

ఈ మాటలు వింటున్న సూరిబాబు, మామ్మగారి తెలివికి నిశ్చేష్టుడై అడుగు కదపలేక నోరు వెళ్ళబెట్టి ఉండిపోయాడు.

★

## ఆవలింతలు



కాస్త మత్తుగా వుంటే మనకి పడుకోవాలనిపిస్తుంది. భోజనం చెయ్యగానే చాలామందికి నిద్ర ముంచుకొచ్చేస్తుంది. ఆపటం ఎవరి తరమూ కాదు. ఎందుకలా వస్తుందో తెలుసా! మనకి శరీరంలో సగటున సుమారు అయిదు లీటర్ల వరకూ రక్తం ప్రవహిస్తూంటుంది. అయితే శరీరంలోని అన్ని భాగాలకీ ఒకేలా రక్తం సరఫరా అవదు. కొన్ని కొన్ని భాగాలకు కొంత కొంత శాతం వెళ్తుంది. కడుపునిండా తిన్నాక ఉదరానికి ఎక్కువ రక్తం సరఫరా అవుతుంది. అప్పుడు మెదడుకి రక్తసరఫరా తగ్గుతుంది. అందుకే మనకి నిద్ర ముంచుకొస్తుంది. అదీ సంగతి.

## తుపాను బాధలు

అప్పుడప్పుడు ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగుతూ వుంటుంది. సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా ఈ నష్టాన్ని, కష్టాల్ని రాకుండా చేయలేం. ప్రపంచంలో ఇంతవరకూ ఎంతో నష్టం కలుగజేసిన తుపానులు ఎప్పుడెప్పుడు వచ్చాయో చూడండి. 1938లో రోడ్‌ఐలెండ్‌లో వచ్చిన తుపానువలన 12వేలమంది చనిపోగా, పద్నాలుగువందలమంది జబ్బులకి గురయ్యారు. 1963లో హయిటీ దీవుల్లో వచ్చిన తుపానువలన నాలుగువేలమంది చనిపోయారు. 1969లో ఈదురుగాలితో మొదలై ఆరుగంటలలో ముప్పయి అంగుళాల వాన పడింది. చాలామంది చనిపోయారు. మూడవ అంతస్థు కిటికీల నుండి జనం తుపానులో ఎగిరిపడ్డారుట. 1970లో ముంజివరం దగ్గర పెను తుపాను, 1988, 1970లో మెక్సికోలో వచ్చిన తుపాను చాలా పెద్దది. గత 19 సంవత్సరాల్లో వచ్చిన తుపానులలో అతి పెద్దది ఇదే. 1992లో ఆండ్రూ పెను తుపానును కోరల్‌గాబల్స్, ఫ్లోరిడా తీరాన్ని తాకింది. ఇవండీ తుపానుల చరిత్ర.

\- ప్రియ

